# స్లిప్

ఎగ్జామ్ జరుగుతున్న ఆహాలంతా ఎన్‌డ్రాప్ సైలెంటుగా ఉంది. విద్యార్థులు ఎవరి ఆలోచనల్లో వాళ్ళున్నారు. ఈ రోజు ఆఖరి పరీక్ష. వచ్చిన ఇన్విజిలేటర్ నారాయణరావు గారికి కాలేజి చరిత్రలో చాలా స్ట్రిక్ట్ అని పేరుంది.

విద్యార్థుల్లో కొంతమంది వచ్చిన నారాయణరావు గార్ని చూసి బేంబేలు పడుతున్నారు. ఈయనొచ్చినందుకు కొంతమంది వాళ్ళ దురదృష్టాన్ని విందించుకుంటున్నారు.

పరీక్ష మొదలై ఐదు నిమిషాలు కావొస్తుంది.

చివర్నుండి రెండవ వరసలో కూర్చున్న గళ్ళ షర్టబ్బాయి పరీక్ష పేపర్ని క్రిందికి పైకి సవరిస్తూ దొంగచూపులు చూడడం నారాయణరావు గారు ఓరకంట గమనించకపోలేదు.

అరగంట కావొస్తుంది.

నారాయణరావు గారు మొదట్నుంచి అనుమానంగా ఉన్న ఆ అబ్బాయి దగ్గరకు వెళ్ళి అతని కోసం కాదన్నట్టుగా నుంచున్నారు.

నారాయణరావు గారు ఉండగా ఆ అబ్బాయి ఏమి వ్రాయకుండా మౌనంగా కూర్చున్నారు.

సీట్లో కూర్చున్న నారాయణరావుగారు టేబిల్‌పై పేపర్లేవో సర్దుతున్నట్లు నటిస్తూ ఆ అబ్బాయిని గమనిస్తున్నారు.




'రెడ్ హేండెడ్'గా పట్టుకోవాలనేది నారాయణరావు గారి తాపత్రయం.

ఆ అబ్బాయి అలా వ్రాస్తూనే ఉన్నాడు.

ఎలా ఐనా పట్టుకోవాలనే పట్టుదలతో నారాయణరావు గారు ఎగ్జామ్ హాలు బైటికి వెళ్ళి ఆ అబ్బాయి వద్దున్న కిటికీ గుండా బైటనుంచి లోపలున్న అతన్ని గమనిస్తున్నారు.

ఏదో సర్దుతున్నట్టు, తీసిన్నట్టు నారాయణరావు గారికి అనుమానంగా వుంది.

స్లిప్‌ని పట్టుకుంటాననే నమ్మకం ఆయనలో ధృఢపడి వుంది. నారాయణరావు గారు దగ్గరకి వచ్చినప్పుడల్లా ఆ అబ్బాయి వ్రాయడం మానేస్తున్నాడు.

అందరూ ఎడిషన్స్ తీసుకుంటూనే ఉన్నారు. ఆ అబ్బాయి ఎడిషన్స్ తీసుకోడానికి రాలేదు. నారాయణరావు గారు దూరంగా ఉన్నప్పుడు మాత్రం దించిన ముఖం ఎత్తకుండా వ్రాస్తున్నాడు.

ఇలా పరీక్ష టైము అయ్యేవరకు జరుగుతూనే వుంది. టైయమవ్వగానే అందరి పేపర్లు లేనుగా తీసుకుంటున్నారు. ఆ అబ్బాయి పేపరు నారాయణరావు గారు చూసారు. అందులో ఏమీ వ్రాసిలేదు. తను అటు, ఇటూ తిరిగి స్లిప్ వ్రాయకుండా ఆపగలిగినందుకు మనస్సులో నవ్వుకున్నారు.

కాలేజీ ఆవరణ బైటున్న కిళ్ళీ షాపులో సిగరెట్ ప్యాకెట్ కొని సిగరెట్టు వెలిగించుకుంటున్న నారాయణరావు గారికి ఇద్దరి మాటలు అతని చరిత్రకి శూలాల్లా గ్రుచ్చుకున్నట్టయ్యాయి.

ఓరేయ్! చాలా థాంక్స్‌రా... నువ్వు [illegible]కపోతే నేను స్లిప్‌ని రాయలేక పోయేవాడ్ని.

"దానిదేముందిరా! నేనెలాగు ప్రిపేర్ అవలేదు. వచ్చేసారి ప్రిపేర్ అయి వ్రాస్తాను. అందుకే ఇలా నటించాను" అని పరీక్ష హాల్లో నారాయణరావు గారు గమనించిన గళ్ళ షర్టబ్బాయి అంటున్నాడు.

సిగరెట్ వెలిగించుకుంటున్న నారాయణరావు గారు అలాగే ఉండిపోయి వాళ్ళు వెళ్తున్న వైపు చూస్తుండిపోయారు.

— ఉండవిల్లి మల్లిఖార్జునరావు

## మీకు తెలుసా

★ మేడం బి.ఆర్. కామా: భారత త్రివర్ణ పతాకంను విదేశాల్లో తొలిసారిగా ఎగురవేసిన మహిళ

★ విజయలక్ష్మి పండిట్: యు.యన్. జనరల్ అసెంబ్లీకి అధ్యక్షత వహించిన తొలి మహిళ

★ సిరిమావో భండారు నాయకే: ప్రపంచములో ప్రధానమంత్రి అయిన మొదటి మహిళ

★ జుంకోటాబీ (జపాన్): ఎవరెస్టు శిఖరం ఎక్కినతొలి మహిళ

★ ఆర్తీ షా: ఇంగ్లీష్ ఛానెల్‌ను ఈదిన తొలి భారతీయ మహిళ

★ రాజకుమారి అమృతకౌరా: ఇండియాలో యూనియన్ కాబినెట్‌లో మంత్రిణి అయిన తొలి మహిళ

★ సరోజినీ నాయుడు: భారతదేశంలో గవర్నరైన తొలిమహిళ

★ సుచేత కృపలానీ: భారతదేశంలో ఒక రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన మహిళ

★ వాలెంటినా తెలిష్కొవా (రష్యా): మొట్టమొదటి సారిగా భూమిని చుట్టి వచ్చిన తొలి మహిళ

★ ఇందిరాగాంధీ: బహుముఖ ప్రచురణపొందిన "ఎటర్నల్ — ఇండియా" వ్రాసిన మహిళ

సేకరణ: బి.యస్.యస్. ప్రసాద్
విశాఖపట్నం




## జోక్

కవి సమ్మేళనం జరుగుతోంది. ఒక చౌకబారు కవి ఇలా కవిత్వం చెప్పసాగాడు.

"డబ్బు! దాన్ని చూడగానే నా గుండె అంటుంది లబ్‌డబ్బు. పేదవాడికది గబ్బు."

వెంటనే ప్రేక్షకులలోంచి ఒకతను ఇలా అన్నాడు "చెప్పింది కొడుతోంది ఇక్కడికి గబ్బు, దయచేసి ఇకనువ్ దొబ్బు."

తూటూపల్లి చంద్రశేఖర్